# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో
అన్ని జిల్లలు, నియోజకవర్గాలు,
మండలాల వారీగా
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను.
అనుభవం, ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి

98665 32777
todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం

సంపుటి: 2 సంచిక: 339 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, ఆగస్టు 22 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


**పంచాంగం - 22 ఆగస్టు 2025 - శుక్రవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
శ్రావణ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:04
సూర్యాస్తమయం - సా. 6:33
తిథి - చతుర్దశి ఉ. 11:59 వరకు
తరువాత అమావాస్య
సంస్కృత వారం - భృగు వాసరః
నక్షత్రం - ఆశ్లేష రా. 12:15ం వరకు
తరువాత మఖ
యోగం - వారియ మ. 2:32 వరకు
కరణం - శకుని ఉ. 11:59 వరకు, శకుని ఉ. 11:59 వరకు
వర్జ్యం - మ. 1:00 నుండి మ. 2:37 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:34 నుండి ఉ. 9:24 వరకు, మ. 12:44 నుండి మ. 1:33 వరకు
రాహుకాలం - ఉ. 10:45 నుండి మ. 12:18 వరకు
యమగండం - మ. 3:26 నుండి సా. 5:00 వరకు
గుళికాకాలం - ఉ. 7:37 నుండి ఉ. 9:11 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:28 నుండి తె. 5:16 వరకు
అమృత ఘడియలు - రా. 10:39 నుండి రా. 12:16 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:53 నుండి మ. 12:43 వరకు

## మేడారంలో 40 కోట్లతో
# స్మృతి వనం
### - మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి



2లో

## జర్నలిస్టుల భూములపై
# సుప్రీం తుది తీర్పు

- గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ



**న్యూఢిల్లీ,టుడే తెలంగాణ :** తెలం గాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం


మిగతా2లో...


## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి
# నామినేషన్
### - నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ, టుడే తెలంగాణ :** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు.

మిగతా2లో...





## కాళేశ్వరంపై
# వాడీవేడిగా
# వాదనలు

### విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
### ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
### చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైదరాబాద్,టుడే తెలంగాణ :** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీ

మిగతా2లో...


## నేడు బీహార్, బెంగాల్లో
# మోడీ పర్యటన
### - రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



**న్యూఢిల్లీ,టుడే తెలంగాణ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్

మిగతా2లో...

## భారత్‌లో పెట్టుబడులు
# పెట్టండి
### - విదేశాంగ మంత్రి జైశంకర్



2లో



## మూసీ సుందరీకరణ
# పేరుతో దోపిడీ
### మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,టుడే తెలంగాణ :** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి

మిగతా2లో...

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని
# మాట్లాడుతున్నావ్

### తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా
### యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదాద..?
### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,టుడే తెలంగాణ :** తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా.. అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని దర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్,

మిగతా2లో...



# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..
### - అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం

**న్యూఢిల్లీ, టుడే తెలంగాణ :** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్య సభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కిం ది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు.

మిగతా2లో...

TO-DAY TELANGANA

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి: విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగష్టు 21:** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

తెరలేపిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు- గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు- ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి

**న్యూఢిల్లీ, ఆగష్టు 21:** రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాలల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని అన్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మేడారంలో 40 కోట్లతో స్మృతి వనం

**● మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**

**హైదరాబాద్, ఆగష్టు 21:** మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురు వారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతర కు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించా రు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పను లను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్‌ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే



జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్‌ఎలులు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

**● మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ, ఆగష్టు 21:** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు.



## సద్దలచెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట:** గురువారం సూర్యాపేట పట్టణంలోని సద్దలచెరువును జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు పక్కన ఖాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలను తొలగించి అందమైన పూల మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని ఆదేశించారు.మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం సద్దల చెరువు పరిధి ఎక్కడ వరకు ఉన్నదో మున్సిపల్ కమిషనర్ ను, సద్దల చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి ఎక్కడ ఉన్నదో ఇరిగేషన్ అధికారులను, ఖాళీ ప్రదేశంలో పర్యాటక శాఖ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో పర్యాటకశాఖ ఎ ఈ ని నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్,మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఇరిగేషన్ డి ఈ పాండు నాయక్,టూరిజం ఎ ఈ మణికంఠ,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్పరాజు రమేష్ సమక్షంలో 13వ వార్డు బాషానాయక్ తండ కు చెందిన బిఎస్పి,బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గండమల్ల వసంత,పోలేపాక సతీష్, సాయి,రాజు, హుస్సేన్ లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలు కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. పార్టీలోకి వస్తున్న నాయకులు ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,ధరావత్ వీరన్న నాయక్,చింతమల్ల రమేష్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి,సాయి నేత, పందిరి మల్లేష్, చింత వెంకన్న, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా కోట మైసమ్మ తల్లికి కుంభాభిషేకం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి





**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో కొలువుదీరిన శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో గురువారం సంప్రదాయ పద్ధతిలో అన్ని రకాల పండ్లు పలహారాలతో అమ్మవారికి నైవేద్యం కుంభం పోయుట ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

### సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనాడు జంక్షన్ చర్చి కాంపౌండ్ పూల సెంటర్ నల్లల బావి , వాణిజ్య భవన్, కుడ కుడ అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రమాదాల నియంత్రణ కొరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు రోడ్డుప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు..

# ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు





**దశల వారీగా నియోజకవర్గంలో ౧ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పట్టాలు తీసుకున్నవారు రేపటి నుండి ముగ్గుపోసి ఇండ్ల నిర్మాణం చేసుకోండి భూమి ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**


**టుడే తెలంగాణ న్యూస్:** చివ్వేంల మండలంలోని బండమీద చందుపట్ల గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాయం చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన లబ్దిదారులకు కొత్తరేషన్ కార్డులు- ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, మాజీ జెడ్పిటిసి, ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేశ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి.అంజద్ అలి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, నంద్యాల సోమిరెడ్డి, బాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి రెక్క కొండల్, బొడుపుల హరికృష్ణ, గుద్దేటి వెంకన్న,ముద్ద వెంకన్న, పిన్ని శ్రీను, అనంతుల సైదులు, ఎల్కా మధు, కోడి వీరస్వామి, సిద్ధోజు రమేష్, పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతో నూతన వెలుగులు

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట రూరల్**

పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లతో సొంత ఇంటి కల నెరవేరుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త తెలిపారు గురువారం సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు 81 మందికి పట్టాలు అందజేయాగ 30 మంది ఇళ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 నెలల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో 81 మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు , ఉచిత విద్యుత్తు,నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రజా పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపీటీసీ చింత అలివేలు కేశాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాసరి నరసయ్య, మాజీ వార్డు సభ్యులు దాసరి శ్రీనివాస్ పోకల వరుణ్ ,దుర్గ విజయ్, నాయకులు కాంపాటి రమేష్, వీరమల్ల అంజయ్య, జాల మాణిక్యం, బొడ్డు సైదులు, సూరారపు రమేష్, బొర్రాజు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ (పిసి పిఎన్డిటి) చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**కొత్తపల్లి రేణుక పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

లింగ నిర్ధారణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ కోటి రత్నం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ లో అనుమతులు లేకుండా స్కానింగ్ సెంటర్ లు నిర్వహిస్తూ, లింగనిర్ధారన పరీక్షలు చేస్తూ కడుపులోనే ఆడపిల్లలను చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఆర్ఎంపీల స్థాయి నుండి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ఆడపిల్ల అయితే అబార్షన్లు చేయడం వల్ల తల్లి ప్రాణాలకు కూడా అన్యాయంగా ముప్పు వాటిల్లుతున్నది.ఈ మధ్యకాలంలో మన జిల్లాలో అబార్షన్ చేయడం వల్ల చాలామంది తల్లులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.లింగ నిర్ధారణ చట్టం గురించి ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రస్తుతం దేశంలో వెయ్యి మంది పురుషులకు తొమ్మిది వందల నలభై మంది మహిళలు మాత్రమే ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆడపిల్లలు లేని సమాజం ఏర్పడుతుందన్నారు. తక్షణమే గ్రామాలలో రిజిస్ట్రేషన్ లేకుండా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ లపై మరియు అర్హతకు మించి వైద్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా స్కానింగ్ నిర్వహిస్తున్న, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లింగ నిర్ధారణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, కోశాధికార జయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, బొజ్జ ఎల్లమ్మ, అనసూర్య, బాజీ, రజిత,పద్మ, ఫర్విన్,లక్ష్మీ,మాధవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలకు అత్యవసర నిధులు మంజూరుచేసి పనులు మెరుగు పరచాలి

**- కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో పనులు అన్ని కుంటుపడిన అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు.స్థానిక సంస్థలకు అత్యవసర నిధులు వెంటనే కేటాయించి పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఈ రోజు సూర్యాపేట ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అనంతరం ఎంపిడిఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలో సర్పంచ్ ల పదవి ముగిసి ప్రత్యేక అధికారుల పరిపాలన వచ్చిన తర్వాత ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాలలో ఉన్న మురికి కాలువలు శుభ్రం చేసే స్థితిలో కూడా లేవని అన్నారు.దీనివలన గ్రామాలలో ఇంటర్నల్ రోడ్లు అద్వానంగా తయారై ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాలలో





వర్షం వస్తే వీధులన్నీ అధ్వానంగా తయారవుతున్నాయని అన్నారు. అదేవిధంగా పట్టణాల్లో, గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది అన్నారు. మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు. దుర్వాసన వస్తోంది.దీని వల్ల దోమలు,ఈగలు విపరీతంగా పెరిగాయి అన్నారు.అపరిశుభ్రంగా ఉండడంతో, అలానే దోమల వల్ల జ్వరాలు సోకి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.డెంగ్యూ, మలేరియా తదితర జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ సమస్య పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.ప్రభుత్వం వెంటనే నిధులు స్థానిక సంస్థలకు మంజూరు చేసి, ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. పారిశుధ్యం వంటి అత్యవసర పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, నాయకులు ఉత్తరాది మోహన్, జానయ్య,చంద్రకళ, జయమ్మ, బయ్యా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాంగ్రెస్ మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం : కేటీఆర్



హైదరాబాద్ : గోదావరి జలాలతో మూసీ నదిని 365 రోజులు పారిస్తామని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కి దగ్గర్లోని కొండపోచమ్మ సాగర్‌కి తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని కేటీఆర్ గుర్తు చేశారు. కొండపోచమ్మ సాగర్ నుండి గండిపేట చెరువుకి గోదావరి నీళ్లను తేవడానికి 2022 లోనే రూ. 1,100 కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు.మూసీ నదికి చేరే 2000 ఎంఎల్‌డీ మురికి నీటిని శుద్ధి చెయ్యడం కోసం మొత్తం 36 ఎస్టీపీల నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మూసీలో ఐదు కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ చేసింది, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భాగాయత్‌లో శిల్పారామం ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మొత్తం రంగమంతా కేసీఆర్ ప్రభుత్వం సిద్ధంపార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. పార్టీలో వ్యక్తులు వస్తుంటారు. పోతుంటారు. పార్టీలు మాత్రం శాశ్వతంగా ఉంటాయని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం పార్టీను కాపాడే శక్తి కార్యకర్తలకు మాత్రమే వుంటుందని అన్నారు.అధికారంలోకి రావడం కోసం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి చేసి, రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే స్కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ని రూ. 1,50,000 కోట్లకు పెంచి తెరలేపిన మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం. ఢిల్లీకి మూటలు పంపుతూ పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రయం, దానికి నగర అభివృద్ధి అనే అందమైన ముసుగు అన్నీ ప్రజలు గమనిసున్నారు. ఒక వైపు నోరు తెరిస్తే కాళేశ్వరం కూలిపోయింది అని పచ్చి అబద్దాలు చెబుతూ మరోవైపు అదే కాళేశ్వరంలో అంతర్భాగం అయిన కొండపోచమ్మ సాగర్ నుండి గోదావరి నీటిని తీసుకుంటాం అని చెప్పడం కూడా విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# యూరియాతో రాజకీయాలు చేస్తున్నారు



హైదరాబాద్: తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు, రైతులు ఇబ్బందులు పడటానికి కేంద్రామే ప్రధాన కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. యూరియా విషయమై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరితే.. ప్రధాని మోదీ దాని అడ్డుకున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తి ఆగిపోయిందని పేర్కొన్నారు. కావాలనే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన (గురువారం) మీడియాతో మాట్లాడారు.కేంద్రం చేతకానితనంతోనే కష్టాలు..బీజేపీ నేతల మూర?పు మాటలతో బీజేపీ బలపడదని తుమ్మల నాగేశ్వర రావు హితవు పలికారు. నెలాఖరులోపు తెలంగాణకు కేటాయించాల్సిన యూరియా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం చేతకానితనంతోనే తెలంగాణకు యూరియా కష్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు వాస్తవాలు అంగీకరించాలని తెలిపారు. యూరియా కోసం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల పదవిలో ఉన్న రామ్‌చందర్‌రావు సోయిలేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని తమ్మల వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేతకానితనాన్ని ఒప్పుకోలేక బీజేపీ నేతల అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొంతమంది రైతులను అడ్డుపెట్టుకుని చచ్చిన పార్టీని బతికించాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం అవాస్తవాలు మాట్లాడి మీ పార్టీల పరువు తీసుకోవద్దని తుమ్మల స్పష్టం చేశారు. యూరియా సమస్యను కొందరు రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారిపట్ల రాష్ట్ర ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తుమ్మల సూచించారు.

# అమెరికా పర్యటనలో కవిత లేఖ విడుదల



హైదరాబాద్: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. ఆ లేఖలో ఆమె ఏమన్నారంటే.. తెలంగాణలోని నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న సింగరేణి బొగ్గు గని కార్మికులకు మీ కల్వకుంట్ల కవిత నమస్కరించి వ్రాయునది...అన్నాదమ్ములు, అక్కచెల్లెళ్లెరా...తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కొప్పుల ఈశ్వర్ గారికి శుభాకాంక్షలు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా సింగరేణి బొగ్గు గని కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి పోరాటంలో భాగస్వామ్యం చేసేందుకు తాను మొదటి నుంచి ముందు వరుసలో ఉండి పని చేశాను. 2015 ఆగస్టు 17వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించిన టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో 11 ఏరియాల నుంచి హాజరైన 1000 మందికి పైగా సభ్యుల సమక్షంలో తనను గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అప్పటి టీబీజీకేఎస్ అధ్యక్షుడు కనకరాజు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు రవీందర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకుడు కెంగెర్ల మల్లయ్య సహా అందరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టీబీజీకేఎస్‌లో జరిగే అన్ని నిర్ణయాలను గౌరవ అధ్యక్షురాలి హోదాలో నేనే తీసుకునేలా తీర్మానం చేశారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. తద్వారా సింగరేణిలో 19,463 మంది యువతకు ఉద్యోగాలు ఇప్పించానని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. సకల జనుల సమ్మెతో సింగరేణిలో తట్టాచెమ్మాస్ బంద్ పెట్టి స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను ఢిల్లీకి తెలియజేసేలా కృషి చేసిన మన కార్మికులకు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తెలంగాణ ఇంక్రిమెంట్ ఇప్పించాను. కార్మికులు తీసుకునే రూ.10 లక్షలకు పైబడిన హౌసింగ్ లోన్‌పై వడ్డీ చెల్లింపు, కార్మికులు నివసించే క్వార్టర్స్‌కు ఉచిత కరెంట్, ఉచిత ఏసీ సదుపాయం ఇప్పించాను.కార్మికులకు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ పది రెట్లు పెంచేందుకు పాటు పడ్డాను. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన కార్మిక కుటుంబాల్లోని పిల్లలకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ సదుపాయం తీసుకు వచ్చాను. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి రోజున పూర్తి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయించాను. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ఆప్షనల్ సెలవు మంజూరు చేయించాను. కార్మిక కుటుంబానికి మాత్రమే పరిమితమైన కార్పొరేట్ వైద్యాన్ని వారి తల్లిదండ్రులకు కల్పింపజేశాను. క్యాడర్ స్కీం, మరణించిన లేదా మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మిక కుటుంబాల్లోని వారసులు మేజర్ అయ్యేంత వరకు ఎంఎంసీ సదుపాయం కల్పించడం సహా కార్మిక కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఎన్నో పథకాలు అమలు చేయడంలో క్రియాశీలంగా పని చేశాను.

# కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సాధారణం :కొండా సురేఖ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వసాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం) ఏబీఎన్‌తో మాట్లాడారు.వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ముంపునకు గురవుతుండడానికి నాలాల ఆక్రమణే కారణమని గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమానికి భారీ స్పందన వస్తోందని తెలిపారు. దొంగ ఓట్లతోనే అన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలుస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని.. అందుకోసమే రాష్ట్రానికి యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు బట్టబయలయ్యాయని మంత్రి సురేఖ విమర్శించారు. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే.. ప్రధాన సూత్రధారిగా తేలిందని ఆరోపించారు. నివేదికలో నిజాలు బయటపడ్డ బీఆర్ఎస్ నేతలు ప్రజలకు కళ్ళబుల్లి మాటలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రజలకు విష ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి యూరియా తేలేకపోయారని విమర్శించారు. తెలంగాణలో మోదీ భజన చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి రైతుల మీద లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని కొండా సురేఖ స్పష్టం చేశారు.

# శ్రీశైలంలో కుట్రలు ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు



హైదరాబాద్, ఆగస్టు21: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వ్యవహారంపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు.శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని రాజాసింగ్ సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలాకాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి క్రైస్తవ కుటుంబాలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని సంచలన వ్యాఖ్యలు చేశారు రాజాసింగ్.శ్రీశైలం పవిత్ర ప్రాంతంలోని దాదాపు అన్ని దుకాణాలను ముస్లింలు, క్రైస్తవులు ఆక్రమించారని రాజాసింగ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ విషయం తెలుసా.. లేదా? వారికి తెలిస్తే, మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మన పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి అలాంటి వ్యక్తులు శ్రీశైలం పవిత్ర స్థలాన్ని పాములా ఎందుకు ఆక్రమించారు? వారిని అక్కడి నుంచి ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు పేరుతో తప్పు చేశారని విమర్శించారు. ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పరిష్కరించాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు. దయచేసి ఇక్కడ కూడా అదే తప్పు చేయొద్దని సూచించారు. శ్రీశైలం పవిత్ర స్థలాన్ని ఆక్రమించిన వారందరినీ, ఇతర మతాల వారిని వెంటనే సున్నిపేట ప్రాంతానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

# అందుకే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తోంది: సీఎండీ



హైదరాబాద్, ఆగస్టు 21: విద్యుత్ షాక్ ఘటనలు సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు.అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు.కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపుర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబుల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే.

# కట్టంగూర్‌లో పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ

## - బస్తా యూరియా కోసం పీఏసీఎస్ వద్ద రైతుల నిరీక్షణ



కట్టంగూర్, ఆగస్టు 21 : కట్టంగూర్ మండలంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరమవుతోంది. మండలంలో 23 వేల ఎకరాల్లో చేపట్టిన వరి, 11 వేల ఎకరాల్లో చేపట్టిన పత్తి సాగుకు అవసరమైన యూరియా సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కోసం రైతులు తిండితిప్పలు వదిలి రాత్రి పగలు తేడా లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. పీఏసీఎస్ ద్వారా ఇప్పటికే మూడుసార్లు సరఫరా చేసినా సాగు అవసరాలు తీరడం లేదు. గురువారం పీఏసీఎస్ కార్యాల యానికి ఒక లారీ లోడు 330 బస్తాల యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా అక్కడికి చేరుకు న్నారు. దీంతో తీవ్ర రద్దీ ఏర్పడింది. రైతులు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జీరాక్స్ సీరియల్‌లో పెట్టి తమ వంతు కోసం గంటల కొద్దీ నిరీక్షించారు. కొన్ని సందర్భాల్లో తోపులాట జరడగంతో పరిస్థితి అదుపులోకి తేచ్చేందుకు పోలీసులను పిలిపించి వారి పహారా మధ్య ఒక్కో రైతుకు బస్తా చొప్పున ఏఓ గిరి ప్రసాద్, సీఈఓ బండ మల్లారెడ్డి పర్యవేక్షణలో యూరియా పంపిణీ చేశారు.పనులు వదులుకుని ఇంకెన్ని రోజులు పడిగాపులు కాయాలి ? అప్పటికి చాలా మంది రైతులకు యూరియా దొరకక పోవడంతో తాము ఎన్ని రోజులు యూరియా కోసం పనులు వదులుకుని తిరగాలని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న మండల స్పెషల్ ఆఫీసర్ (జీఎం ఇండ్రస్ట్రీస్) సతీశ్, ఎస్ఐ మునుగోటి రవీందర్ అక్కడికి చేరుకుని రైతులకు సరిపడా యూరియా వస్తుందని, అందరికీ అందజేస్తామని చెప్పారు. రైతులు నానో యూరియాను వాడుకోవాలని, అది కూడా పని చేస్తుందని సూచించారు. మండలానికి 2,400 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు 1,800 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామని మిగతా 600 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి గిరి ప్రసాద్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసుల పహారా మధ్య యూరియాను తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటే గాని దొరకని పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతులను 'చెప్పుల పాలు' చేసిన చెత్త రికార్డు మాత్రం సీఎం రేవంత్‌దే : కేటీఆర్



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రమంతా యూరియా కోసం రైతుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ గంటల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో నిల్చుంటున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ పీఏసీఎస్ వద్ద ఓ వృద్ధ రైతు చెప్పుల వరుస చివర్లో నేలపై పడుకొని ఉన్న చిత్రంపై కేటీఆర్ స్పందించారు.రేవంత్.. నీ దరిద్రిపుగొట్టు పాలనకు దక్కిన అసమర్థ ఆస్కార్ అవార్డు ఇది అని కేటీఆర్ విమర్శించారు. ఈ ఫోటోను ఫ్రేమ్ కట్టించుకుంటావో.. మెడలో వేసుకుని ఊరేగుతావో నీ ఇష్టం అని మండిపడ్డారు. అన్నదాతను "అప్పులపాలు" చేసిన చేతకాని పాలకులను చూశాం కానీ.. "చెప్పులపాలు" చేసిన చెత్త రికార్డు మాత్రం నీదే అని రేవంత్‌పై నిప్పులు చెరిగారు.బస్తా యూరియా కోసం.. రైతు బతుకును బజారున పడేశావు.. అందరి కడుపునింపే అన్నదాతను.. పాదరక్షల పాల్జేసిన నీ పాపం ఊరికే పోదు అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చివరకు కేటీఆర్ జై కిసాన్.. జై తెలంగాణ.. అని నినదించారు.

# రెండు జిల్లాలో ఏసీబీ దాడులు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఉద్యోగులు



నిజామాబాద్ / సూర్యపేట : లంచాల పేరిట వేధింపులకు గురిచేయడాన్ని సహించలేక పోతున్న బాధితుల ఫిర్యాదులతో ఏసీబీ అధికారులు దాడులను ముమ్మరం చేస్తున్నారు. ఇటీవల వరుసగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతున్న అధికారుల జాబితాలోనే గురువారం రెండు జిల్లాలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుర్రం వివేకానందా రెడ్డి అతడి ప్రైవేట్ డ్రైవర్ నెల్లి తిరుపతి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వాహనాల రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణతో పాటు భవిష్యత్‌లో ఎలాంటి అనుమతులు కావాలన్న లంచం ఇవ్వాల్సిందేనని ఇద్దరు మొండికేయడంతో చివరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ గురువారం ఇద్దరిని పట్టుకుని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు.

# డ్రోన్‌కు చిక్కిన జూదరులు

**11మంది అరెస్టు.. 9 మంది పరారీ**

**- రూ.2,36,740, 12సెల్‌ఫోన్లు, 4 బైక్‌లు స్వాధీనం**



**ఏర్పేడు(తిరుపతి):** కింద పట్ట పరిచారు. ఒక పక్క పరదా కట్టారు. ఇలా రోడ్డుకు దూరంగా పొలాల్లో పేకాట స్థావరం పెట్టారు. ఎక్కడో పొలాల్లో ఉన్న తమను ఎవరు పట్టుకుంటారులే అని ధీమాగా పేకాట ఆడుతున్న వారు.. ఆకాశం నుంచి నిఘా పెట్టిన డ్రోన్‌కు చిక్కారు. ఏర్పేడు మండలం మేర్లపాక, బండారుపల్లి, ముసలిపేడు, కందాడు, రామలింగాపురం గ్రామాల్లో డ్రోన్ ద్వారా పోలీసు బీట్ పెట్టారు. సైబర్ క్రైం సీఐ, డ్రోన్ కెమెరాల ఇన్‌ఛార్జి వినోద్‌కుమార్ పర్యవేక్షణలో పది మంది పోలీసులు పేకాట స్థావరాలపై డ్రోన్ నిఘా పెట్టారు.బండారుపల్లి, ముసలిపేడు సరిహద్దు పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పేకాట ఆడుతున్న మూడు ప్రాంతాలపై దాడులు నిర్వహించి 11మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో 9మంది పరారయ్యారు. పేకాట స్థావరాల నుంచి రూ.2,36,740 నగదు, 12 సెల్‌ఫోన్లు, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు, కడపకు చెందిన ఐదుగురు, అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఇద్దరు, కోడూరుకు చెందిన ఒకరు, కలకడకు చెందిన ఒకరు చొప్పున ఉన్నారు. వీరిని ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యేలు ఇలా చేస్తే ఎలా సీఎం చంద్రబాబు ఫైర్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (గురువారం) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు.ఏడుగురు ఎమ్మెల్యేల తీరుపై ఫైర్..ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి నారా లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు నారా లోకేష్ వద్దా ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు.పులివెందుల కూడా మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని చెప్పుకొచ్చారు. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరిని కట్టడి చేయాలని లోకేష్ చెప్పారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చెప్పారని అన్నారు. లేడీ డాన్ గురించి ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంత మంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ లు, ఇతర కమిటీల నియామకంపై ఈ భేటీ లో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై బొత్స సత్యనారాయణ క్లారిటీ



**రాజమండ్రి, ఆగస్టు 21 :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసిపి విధానం అని బొత్స చెప్పుకొచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారని బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు అదే విధంగా ఎన్.డి.ఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తామని చెప్పారు. తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదన్న బొత్స.. అలాగైతే ఎన్.డీ.ఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణాదికి చెందిన వారు కదా అని బొత్స ఎదురు ప్రశ్నించారు.

# ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం



**అమరావతి, ఆగస్టు 21:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కుంభకోణంలో కీలక నిందితుడు, ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు జప్తునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. రూ. 13 కోట్లతో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సెట్ అధికారులు గుర్తించారు. ఈ ఆస్తుల్లో కొన్ని ఆయన బంధువుల పేర్లపై కూడా ఉన్నట్లు వారు కొనుగోన్నారు. ఈ ఆస్తులను జప్తు చేసేందుకు కొత్త రూల్ మేరకు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.నేటి వరకు ఆస్తుల జప్తు ఎంతంటే..ఈ మద్యం కుంభకోణంలో నేటి వరకు రూ. 120 కోట్లు మేర ఆస్తులు జప్తు చేసినట్లు అయింది. అందులో 90 శాతం నగదు.. ఈ కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డివే కావడం గమనార్హం. అయితే ఈ రోజు జారీ చేసిన జీవోతో కలుపుకుని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఆస్తులు ఎక్కువగా ఉన్నాయని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇక మొదటి చార్జిషీట్‌లోనే రూ. 30 కోట్లు ఆస్తులను సిట్ సీజ్ చేసింది. ఆ తర్వాత రెండో చార్జిషీట్‌కు ముందు హైదరాబాద్ శంషాబాద్ సమీపంలోని ఒక ఫామ్ హౌస్‌లో రూ.11 కోట్లు నగదును సిట్ అధికారుల స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కుంభకోణంలోని నిందితులకు చెందిన వివిధ అకౌంట్లలో సుమారు రూ. 15 కోట్లు స్వాధీన పరుచుకున్నారు. ఇక రాజ్ కసిరెడ్డికి చెందిన వివిధ కంపెనీలు, బినామీ కంపెనీలలో ఉన్న బినామి ఆస్తులను అత్యధికంగా స్వాధీనం చేసుకున్నట్టు సిట్ అధికారులు వెల్లడించారు. ఈ మొత్తం వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తాను అధికారంలోకి వస్తే.. దీనిపై దర్యాప్తు చేయిస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ హామీ ఇచ్చింది. ఇక 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలో ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది.అనంతరం ఈ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అదీకాక ఈ మద్యం కుంభకోణం వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ, వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి మీడియా ఎదుట బాంబు పేల్చారు. అలాంటి వేళ.. విచారించారు.ఈ విచారణలో దాదాపు రూ 3200 కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్లు తేల్చారు. వీరి బెయిల్ కోసం పెట్టుకున్న పిటిషన్లను సైతం కోర్టు కొట్టివేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మద్యం కుంభకోణం ద్వారా ఈ కేసులో కీలక నిందితుడు ఏ1 రాజ్ కసిరెడ్డి భారీగా నగదు కూడబెట్టినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో రూ. 13 కోట్లతో తన పేరు, తన బంధువుల పేరుతో రాజ్ కసిరెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆతడి ఆస్తులను జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# టీటీడీపై కావాలనే బురద చల్లుతున్నారు



**అనంతపురం:** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆరోపించారు. ప్రతి నిత్యం దేవస్థానంపై బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. టీటీడీ ప్రతిష్ఠను పెంచేలా చైర్మన్ పని చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఆయన ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు..వైసీపీ నేతలు టీటీడీపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ.. కాలం గడుపుతున్నారని ఎంఎస్ రాజు ఆరోపించారు. టీటీడీపై ఆరోపణలు చేస్తూ.. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. తిరుపతిలో జిరాక్స్ సెంటర్ పెట్టుకున్న నీకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒక్క రూపాయి కూడా టీటీడీ డబ్బు ఎవరు వాడుకోలేదని స్పష్టం చేశారు. టీటీడీపైన, చైర్మన్ పైన అనవసరంగా బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిక్లరేషన్ ఇవ్వమంటే జగన్ రెడ్డి నానా యాగీ చేస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు జెండా ఎగరవేయని వ్యక్తి జగన్ రెడ్డి అని విమర్శించారు. టీటీడీ మీద మీరు చేసే ఆరోపణలను నమ్మే స్థితిలో జనాలు లేరని ధీమా వ్యక్తం చేశారు. సామాన్య భక్తులను అనేక సేవల్లో భాగస్వామ్యం చేసేలా టీటీడీ పనిచేస్తుందని ఎంఎస్ రాజు స్పష్టం చేశారు.

# రైతు కూలీగా మారిన కలెక్టర్



**పల్నాడు జిల్లా:** వర్షాలు పడుతున్నాయి ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నా యి.. రిజర్వాయర్లు, చెరువులు అన్ని నిండు కుండలా మాం ^డంతో.. కావాల్సినంత నీరు కాలువల్లో పారుతోంది. దీంతో అన్న దాతలు వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. పల్నాడు జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కింద వరి అధికంగా సాగవుతుంది. ఒకవైపు వర్షాలు పడటం మరొకవైపు ప్రాజెక్ట్ ల్లో నీరు ఉండటం తో రైతులు ఉత్సాహంగా వరి సాగు చేస్తున్నారు. పెద్ద ఎత్తున వరి నాట్లు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ రోజు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు దాచేపల్లి వెళ్తున్నారు. అద్దంకి నార్కెట్ పల్లి హైవే పక్క నున్న పొల్లాల్లో రైతులు ఉత్సాహంగా నాట్లు వేయడం కలెక్టర్ అరుణ్ బాబు కంట పడింది. వెంటనే ఆయన పొలాల పక్కనే కారు ఆపించారు. కారు దిగి నేరుగా రైతుల వద్దకు వెళ్లారు. వరి నాట్లు వేస్తున్న రైతు కూలీలు, రైతులతో మాటామ ంతి కలిపారు. ఇంకేముంది రైతులతో కలిసి ఆయన కూడా పొలంలోకి దిగారు. ఏకంగా వరి నాటు వేశారు.కలెక్టర్ ను చూసిన ఆనందంలో మహిళా కూలీలు ఆయనతో మాట్లాడే ందుకు ముందుకొచ్చారు. ఇదే అదునుగా భావించిన కలెక్టర్ ఏం పంటలు సాగు చేస్తున్నారు. ఎంత దిగుబడి వస్తుందో వారినే అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది పొగాకు అధికంగా సాగు చేయడంతో ధర లేక రైతులు నష్టపోయిన విషయాన్ని ఆయనే ప్రస్తావించారు. ఈ ఏడాది పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఆతర్వాత పంట మార్పిడి విధానం అవలంభించాల న్నారు. వరితో పాటు మినుము లాంటి పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. అరుణ్ బాబు ప్రశ్నలకు సమాధానం చెప్పడమే కాకుండా ఆయనిచ్చిన సూచనలు, సలహాలను రైతులు, రైతు కూలీలు శ్రద్ధగా విన్నారు.వీడియో చూడండి..ఈ ఏడాది ప్రాజెక్ట్ ల్లో పుష్కలంగా నీరుందని వాతావరణం కూడా అనుకూలంగా ఉందని.. రైతులంతా ఉత్సాహంగా సాగు చేయాలని కలెక్టర్ రైతులకు చెప్పారు. గ్రౌండ్ వాటర్ స్థాయి కూడా పెరిగిందన్నారు. హార్టికల్చర్ పంటలు కూడా సాగు చేయాలన్నారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విషయంలో అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్క రైతు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.కలెక్టరే ఏకంగా పొలంలోకి దిగడంతో ఆయనతో పాటు.. చాలామంది వరి పొలంలోకి దిగి నాట్లు వేశారు. తమతో జిల్లా ఉన్నతాధికారి కలిసి పొలంలో నాట్లు వేయడంతో మహిళా కూలీలు హర్షం వ్యక్తం చేశారు.

# ఏపీ వైసీపీ కీలక నిర్ణయం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆ కూటమికే మద్దతు



**అమరావతి :** ఉప రాష్ట్రపతి ఎన్నికపై వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే ప్రతిపాదించిన అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తమ మద్దతు ఉంటుందని వైసీపీకి చెందిన కీలక నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రకటించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వైసీపీ ఏర్పడిందని అన్నారు. గతంలో ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ ఎన్డీయేకు మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా పార్లమెంట్‌లో పలు బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చినట్లు గుర్తు చేశారు. నంబర్ గేమ్ ఉండొద్దనే ఉద్దేశంతో ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. అప్పట్లో ప్రణబ్ ముఖర్జీకి మద్దతిచ్చామని తెలిపారు. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ముకు మద్దతిచ్చామని అన్నారు.రైతు చట్టాలకు, 2019లో ఆర్టికల్ 370 రద్దుకు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ చట్ట ప్రతిపాదనకు వైసీపీ మద్దతు ఇచ్చామని తెలిపారు. 2013లో అవిశ్వాస సమయంలోనూ మోదీ ప్రభుత్వానికి మద్దతు తెలిపామని బొత్స వెల్లడించారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ఖరారు చేసిన అనంతరం బీజేపీకి చెందిన నాయకులు వైసీపీ నాయకులను సంప్రదించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కోరిన మీదట వైసీపీ సానుకూలంగా స్పందించి ఎన్డీయేకు మద్దతును ప్రకటించింది.

# ఈ నెల 25 జగన్ రాజమండ్రి పర్యటన వాయిదా




**రాజమండ్రి :** ఈ నెల 25న రాజమండ్రిలో జరగాల్సిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పర్యటన వాయిదా పడింది. వినాయక చవితి తర్వాత జగన్ పర్యటన ఉండొచ్చని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ చెప్పారు. రాజమండ్రిలో ఇవాళ బొత్స మీడియాతో మాట్లాడారు. పనిలోపనిగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై బొత్స ఫైర్ అయ్యారు. 'రామనామ స్మరణలా ప్రతి విషయానికి వైసీపీ, జగన్మోహన్ రెడ్డి అంటున్నారు.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎందుకు అడ్డుకోవడం లేదు.. 16 సార్లు ఢిల్లీ వెళ్లి సీఎం చంద్రబాబు ఏం సాధించారు? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు వైసీపీ పోరాటం చేయబోతుంది.' అని బొత్స చెప్పారు.30వ తేదీన వైజాగ్ జనసేన సమావేశంలో స్టీల్ ప్లాంట్ పై పవన్ కళ్యాణ్ ప్రకటన చేయాలని బొత్స డిమాండ్ చేశారు. 'కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో కూర్చుని ఏం చేస్తున్నాడు? ప్రధాని యోగ డే వల్ల విశాఖకు ఏమీ ఉపయోగం జరగలేదు. పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఏమయ్యింది? రేషన్ బియ్యం మాఫియా గత ఐదు సంవత్సరాలలో అరకొరగా జరిగితే ఇప్పుడు పదిరెట్లు పెరిగింది. వైజాగ్ లో ఈ మధ్య కాలంలో మూడు సార్లు డ్రగ్స్ పట్టుబడ్డాయి.' అని బొత్స అన్నారు.సీఎం చంద్రబాబు సింగపూర్ లో పెట్టుబడులు సాధన కోసం కాదు.. పెట్టుబడులు పెట్టుకోడానికి వెళ్లారంటూ బొత్స ఆరోపించారు. పీ4 విధానంలో చంద్రబాబు వైఖరి ట్రంప్ తరహాలో ఉందని బొత్స అన్నారు. ఏపీకి మూడు రాజధానులు సున్నితమైన అంశం అని, మా పార్టీలో మూడు రాజధానులపై చర్చించుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. పర్యవేక్షణ లేకపోవడం, ప్రజల పట్ల బాధ్యతరాహిత్యం కారణంగా కూటమి ప్రభుత్వం 16 నెలలుగా వైఫల్యం చెందిందని బొత్స చెప్పుకొచ్చారు.

# గిరిజనాభివృద్దే మోడీ ధ్యేయం




**పాడేరు/విశాఖపట్నం:** గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధ్యేయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సారథ్యం యాత్రలో భాగంగా పాడేరు జిల్లాలో మాధవ్ పర్యటన కొనసాగుతుంది. ఈసందర్భంగా పాడేరులో నిర్వహించిన ఛాయ్ పే చర్చలో అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. స్థానికుల ద్వారా గిరిజన ప్రాంతాల సమస్యలు మాధవ్ అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. దేశంలో పేదరికం నిర్మూలనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీఅనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. గిరిజన ఉత్పత్తులు స్థానికంగా ప్రాసెసింగ్ యూనిట్ లు ఉంటే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని మాధవ్ అభిప్రాయపడ్డారు.బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో ఘాట్ రోడ్డు నిర్మాణంలో వేతనాలు పెంచాలని మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో ఉద్యమం జరిగి స్వాతంత్ర్య పోరాటంగా మారిన అంశం మాధవ్ ప్రస్తావించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను రక్షించుకోవాలన్నారు. రాజమహేంద్రవరం నుండి పాడేరు, చింతూరు, అరకు మీదుగా విజయనగరం జాతీయ రహదారికి అనుసంధానంగా మాడుగుల, నర్సీపట్నం ఘాట్ రోడ్డు నిర్మాణం ద్వారా రవాణా సదుపాయాలు మెరుగు పడతాయన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యేకు బెదిరింపులు




**నెల్లూరు, ఆగస్టు 21:** టీడీపీ నేత, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి బెదిరింపులు వచ్చాయి. తనకు రూ. 2 కోట్లు ఇవ్వాలని.. లేకుంటే చంపేస్తామంటూ ఆమెకు బెదిరింపులు అందాయి. నెల్లూరులోని వేమిరెడ్డి నివాసం వద్ద.. భద్రతా సిబ్బందికి దుండగుడు ఒక లేఖ ఇచ్చి వెళ్లిపోయాడు. దీంతో ఆ లేఖను వేమిరెడ్డి కార్యాలయ సిబ్బంది తెరిచి చూశారు. అందులో ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు దిగడంతో.. ఈ విషయాన్ని ఆమెకు తెలియజేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసం వద్ద భద్రతా సిబ్బందిని పోలీసులు విచారిస్తున్నారు. అలాగే ఎమ్మెల్యే ఇంటి వద్ద, ఆ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్లాక్ మెయిలర్ ఎక్కడి నుంచి ఎమ్మెల్యే నివాసానికి వచ్చాడు.. ఈ లేఖ అందజేసిన అనంతరం అతడు ఎటు వైపు వెళ్లాడు అనే అంశాలను సీసీ కెమెరాల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.అయితే ఈ విచారణను పోలీసులు గోప్యంగా చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ స్పందించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి బెదిరింపు లేఖ వచ్చిన విషయం వాస్తవమని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు.ఇక ఆగస్టు 17వ తేదీన ఈ బెదిరింపు లేఖను ఎమ్మెల్యే భద్రతా సిబ్బందికి దుండగుడు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ లేఖ ఇచ్చిన వ్యక్తి ముఖానికి మాస్క్ పెట్టుకొని నెల్లూరులోని స్థానిక ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసం వద్దకు వచ్చాడు. అక్కడి భద్రతా సిబ్బందికి ఒక లేఖ ఇచ్చి.. అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోయాడు. మరోవైపు ఈ వ్యవహారంలో అల్లూరు మండలం ఇసుకపాలెంకు చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది.అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. మరోవైపు వేమిరెడ్డి నివాసం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మరోక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానం చెబుతున్నాడు. దీంతో అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. అతడి వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి బెదిరింపులు రావడం.. స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఉప్పొంగుతున్న తుంగభద్ర. 26 క్రస్ట్‌గేట్ల నుంచి 1.28 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు

- నీటమునిగిన హంపి, ఆనెగొంది చారిత్రక చట్టడాలు
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. నదీ తీర ప్రాంతాలు, పంటపొలాలు జలమయం అవుతున్నాయి. నీటి ప్రవాహం రోజు రోజుకూ పెరుగుతున్న కారణంగా గత కొన్ని రోజులుగా తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ బళ్ళారి, కొప్పళ జిల్లాల జిల్లాధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీంతో తుంగభద్ర నది ప్రవహించి విజయనగర జిల్లా పరిధిలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన హంపి, కొప్పళ జిల్లా పరిధిలోని ఆనెగొంది,సణాపురం ప్రాంతాల్లో తుంగభద్ర నది ప్రమాద సూచిక స్థాయిలో పొంగి ప్రవహిస్తోంది. మూడు నాలుగు రోజులుగా బళ్ళారి-కొప్పళ జిల్లాల వారధిగా ఉన్నకంప్లి వంతెన వరద ప్రవాహంలో మునిగి పోగా ఆ మార్గం గుండా వాహనాల రాకపోకలు నిలిపివేశారు. పర్యాయ మార్గాల ద్వారా వెళ్ళడంతో ప్రయాణ భారం ఎక్కువ అవుతోంది. హంపిలో కృష్ణదేవరాయల సమాధితో పాటు , పురందర దాసుల మంటపాలు మునిగిపోయాయి. గంగావతి తాలూకా పరిధిలోని సణాపుర గ్రామం వద్ద కొండప్రాంతాల్లో నడుమ వరద నీరు ప్రవాహం ప్రమాదం దాటి ప్రవహిస్తోంది.



సుందరమైన దృశ్యాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు కొండరాళ్ళపై కూర్చొని తుంగభద్ర పరవళ్ళు చూస్తూ నయనానందం పొందుతున్నారు. ఆనెగొంది గ్రామంలో చింతామణి వద్ద చారిత్రక మంటపాలు నీటి మునిగాయి. నీటి ఉధృతి కారణంగా హంపి విరుపాక్షేశ్వర దేవస్థానం సమీపంలో స్నాన మంటపం దాదాపు మునిగి పోగా భక్తులు నదివద్దకు వెళ్ళాలంటేనే భయడపతున్నారు. హంపి చక్రతీర్థ వరద నీటితో పొంగి ప్రవహిస్తుండడం విశేషంతుంగభద్ర రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తోంది. క్షణ క్షణానికి వేలాది క్యూసెక్కుల వరద నీరు చేరుతుండడంతో డ్యామ్ జలకళతో తొణికిసలాడుతోంది. గత ఏడాది కంటే ఈ ఏడాది జలాశయం పైభాగంలో జోరు వానలు కురుస్తుండడంతో భారీగా నీరు చేరుతోంది. టీబీ డ్యామ్‌కు ప్రధాన జలవనరులైన తుంగ, భద్ర జలాశయాలు పూర్తి స్థాయిలో నిండడంతో రెండు జలాశాయల గేట్లు ఎత్తి లక్షలాది క్యూసెక్కుల నీటి దిగువకు వదులుతున్నారు. గత ఏడాది జలాశయం 19వ క్రస్ట్‌గేటు కొట్టుకొని పోయిన నేపథ్యంలో నిపుణుల నివేకదికల ప్రకారం ఈ ఏడాది జలాశయంలో 80 టీఎంసీ నీటిని మాత్రమే నిల్వ ఉంచుతున్నారు.బోర్డు అధికారులు జలాశయానికి చేరుకుంటున్న వరద నీటిని క్రస్ట్‌గేట్ల గుండా దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం జలాశయంలో నీటి నిల్వ 1624.44 అడుగులకు చేరుకుంది. జలాశయానికి 1.28లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని, జలాశయంలో 74.68టీఎంసీల నీరు నిల్వ ఉందని బోర్డు అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1625.13 అడుగులకు నీరు చేరుకోగా, 31.033 క్యూసెక్కులు మాత్రమే ఇన్‌ఫ్లో ఉండగా, 76.91టీఎంసీల నీరు మాత్రమే ఉండేదన్నారు. ప్రస్తుతం జలాశయానికి అధికంగా వరద నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో దిగువకు ప్రస్తుతం విడుదల చేస్తున్న వరద నీటి ప్రమాణం పెంచే అవకాశం ఉందని బోర్డు అధికారులు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం



**ఢిల్లీ:** : భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు.భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం




**న్యూఢిల్లీ:** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు.డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువడబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# ఈ బిల్లు మీకే కాదు అన్ని పార్టీలకు వర్తిస్తది : కిషన్ రెడ్డి

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం కీలక రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రులు సహా పదవిలో ఉన్న ఏ రాజకీయ పార్టీ నేత అయిన సరే.. తీవ్రమైన నేరాల్లో అరెస్ట్ అయి 30 రోజులు జైల్లో ఉంటే పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ బిల్లుల ప్రకారం, ఐదేళ్లకుపైగా శిక్షకు దారి తీసే నేరాలపై అరెస్టై వరుసగా 30 రోజులు జైలులో ఉంటే.. 31వ రోజున ఆయా పదవి నుంచి ఎవరైనా స్వయంగా తప్పుకోవాల్సిందే. రాజీనామా చేయకపోయినప్పటికీ అటువంటి నాయకులు పదవీచ్యుతులవుతారు. ఈ బిల్లుపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా తీవ్ర నిరసన వ్యక్తం చేయడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్‌కోసం కాదు.. అందరికీ వర్తిస్తుంది..ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, 'రాజకీయాలతో సంబంధం లేని బిల్లు ఇది. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎందుకు భయపడుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కోర్టు తీర్పు తర్వాతే అమిత్ షా ఎన్నికల్లో పోటీ చేశారు. అద్వానీ పై ఆరోపణలు వస్తే రాజీనామా చేసి తర్వాత ఎన్నికల్లో పోటీ చేశారు. నైతిక విలువలు కట్టుబడి నాడు అమిత్ షా రాజీనామా చేశారు. ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి తొలగి పోవాలి. అరవింద్ కేజ్రీవాల్ జైల్లో రివ్యూమీటింగ్ పెట్టాడు. ఆరు నెలలు జైలు నుంచే సీఎంగా పరిపాలన చేసి



వ్యవస్థల పరువు తీశాడు. జైలు కు వెళ్లి కూడా తమిళ నాడు మంత్రి సెంథిల్ బాలాజీ పదవిలో కొనసాగాడు. ఈ బిల్లుపై చర్చ జరపాలని జేపీసీకి పంపాం. దీనిపై మేధావులు,విద్యావంతులు ప్రజలు చర్చించాలి. నైతిక విలువల రాజకీయాల కోసమే ఈ బిల్లు తీసుకువచ్చాం' అని స్పష్టం చేశారు.గురివింద రాజకీయాలు చేసేవారే వ్యతిరేకిస్తున్నారు..లోక్ సభలో ఈ బిల్లు విషయంలో కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. గురివింద రాజకీయాలు చేసే పార్టీలే ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాయి. నిజాయితీ పాలన చేస్తే ఎవరూ జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. అవినీతి అధికారులకు ఏవిధమైన శిక్ష ఉంటుందో అవినీతి రాజకీయ నాయకులకు శిక్ష తప్పదు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఎప్పుడూ ఎన్నికలు జరిగినా మూడు రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ ఓటమి ఖాయం. ఎన్నికలు వస్తే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ భయంకరంగా ఓడిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. అలాగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేటీఆర్ మద్దతు ఎవరు అడిగారని ఈ సందర్భంగా అన్నారు.ఆర్టికల్ 75 (ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల నియామకం), ఆర్టికల్ 164 (సీఎంలు, రాష్ట్ర మంత్రుల నియామకం)లతో అనుసంధానిస్తూ 130వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రతిపాదించారు. అంతేకాదు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జమ్మూ కశ్మీర్‌కు కూడా ఈ నియమాలు వర్తించేలా యూనియన్ టెరిటరీస్ (సవరణ) బిల్లు %-% 2025, జమ్మూ అండ్ కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు %-% 2025లను కూడా ప్రవేశపెట్టారు.యూరియాపై క్లారిటీ..ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం నుంచి రావాల్సిన యూరియాపైనా కేంద్రమంత్రి స్పందించారు. తెలంగాణ మంత్రులు ప్రతిరోజూ యూరియా లేదు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. యూరియాను కొందరు నిల్వ చేసుకుంటున్నారు. పెద్దఎతున్న యూరియాను ఇతర వాటికి తరలిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా.. అడగకపోయినా.. యూరియా ఇస్తాము. పెద్దరైతులు యూరియాను నిల్వచేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. కేంద్ర ప్రభుత్వం దాదాపు 2300 సబ్సిడీతో రైతులకు యూరియా ఇస్తోంది. క్రిపోకో నుంచి 17,500 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తుంది. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రాబోతుంది. చైనా,ఉక్రెయిన్ నుంచి రావాల్సింది కొంత ఆలస్యం అయింది. తమిళనాడు పోర్ట్ నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రానున్నదని స్పష్టం చేశారు.


# ఢిల్లీ సీఎం దాడిపై రాజేశ్ సకారియా వింత సమాధానం



**ఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుపా పై జరిగిన దాడి దేశంలో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ దాడికి అసలు కారణం వీధి కుక్కల సమస్య అని తెలుస్తోంది. ముఖ్యంగా జంతు ప్రేమికుడు అయిన నిందితుడు.. ఇటీవలే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో సాయం కోరేందుకు ముఖ్యమంత్రిని కలిశాడు. అయితే ఈ విషయంపై ఆమె స్పందించకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై.. ముఖ్యమంత్రిపై దాడికి పాల్పడ్డాడు. పోలీసుల విచారణలోనే ఈ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.నిందితుడి వింత వాదనఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పై జరిగిన దాడి కేసులో నిందితుడు చెబుతున్న మాటలు పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. వీధికుక్కల కోసం తాను సీఎంపై దాడి చేశానని, అలా చేయమని తనకు శివుడే చెప్పాడని నిందితుడు రాజేశ్ సకారియా వెల్లడించాడు. తాను శివుని భక్తుడినని, వీధికుక్కల సమస్యపై ఢిల్లీ వెళ్లి సీఎం సహాయం కోరమని సాక్షాత్తూ శివుడే తనకు చెప్పాడని పేర్కొన్నాడు.సుప్రీం తీర్పుతో రైలెక్కి ఢిల్లీకి.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో 8 వారాల్లో వీధికుక్కలను తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన జంతు ప్రేమికుడైన రాజేశ్ సకారియాకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. దీంతో అతడు టికెట్ లేకుండానే రైలెక్కి గుజరాత్ నుంచి హుటాహుటిన ఢిల్లీ కి చేరుకున్నాడు. నిన్న షాలిమార్ బాగ్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి, వీధికుక్కలను తరలించవద్దని కోరుతూ ఆమెకు ఒక వినతిపత్రం సమర్పించాడు. ఆమె నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఆగ్రహానికి గురైన సకారియా, ముఖ్యమంత్రితో వాగ్వాదానికి దిగాడు. ఆవేశంలో ఆమె చెంపపై కొట్టి, దుర్భాషలాడాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

**ఢిల్లీ:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. కేసీఆర్ తరఫున సుప్రీంకోర్టు లాయర్ ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని, నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని తెలిపారు. నివేదికను కేసీఆర్, హరీశ్‌రావుకు అందించలేదని, కమిషన్ నివేదికపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిందన్న సుందరం పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని, సీఎం విలేకరుల సమావేశంలో కమిషన్ నివేదిక వివరాలు వెల్లడించారని.. వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్ చేశారని.. కేసీఆర్‌కు మాత్రం నివేదిక కాపీలు ఇవ్వలేదని, నివేదిక కాపీలు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదన్నారు.కమిషన్ నివేదికపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని.. కమిషన్ నివేదిక ఆధారంగా కమిటీ 60 పేజీల నివేదికను రూపొందించినట్లుగా న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, అసెంబ్లీలో చర్చించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు.



ఇద్దరు పిటిషనర్లు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ పేర్కొనగా.. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయటపెట్టారని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి విలేకరికి 60 పేజీల నివేదికను ఇచ్చారని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం సీజే ధర్మాసనానికి తెలిపారు. కోర్టుకు సమర్పించిన నివేదిక కాపీలు సరిగా కనబడడం లేదని సీజే తెలిపారు. స్పష్టంగా కనపడేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తర్వాత విచారిస్తామన్నారు. అయితే, ప్రాధాన్యం దృష్ట్యా విచారణ ఇవాళే కొనసాగించాలని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం హైకోర్టు సీజేకి విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ పేర్కొన్నారు.నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60 పేజీలు రూపొందించారని, 60 పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందన్నారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని, అసెంబ్లీలో చర్చించే వరకు పిటిషన్‌ను విచారణ చేపట్టొద్దన్న ఏజీ.. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. అయితే, సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటిషనర్లు తప్పుపట్టడం చెల్లదన్న ఏజీ.. కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా? అని హైకోర్టు ప్రశ్నించింది. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని ప్రశ్నించిన ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?.. అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ తర్వాత చర్యలు తీసుకుంటారా? అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్ణయం చెప్పేందుకు సమయం కావాలని హైకోర్టును ఏజీ కోరారు. దాంతో కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.


# ఇండియాతో వాణిజ్యం కీలకమైంది: నిక్కీ హేలీ



**న్యూయార్క్ :** భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీపేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది.విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు.ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్నితెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

# మన రాకెట్‌లో మన వ్యోమగామి త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు: శుభాంశు శుక్లా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్ల నున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు.



అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు.శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం ..తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని గురుత్వాకర్షణలో విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# జాక్ క్రాలీ అద్భుతమైన బ్యాటింగ్



ఇంగ్లాండ్‌లో 'ది హండ్రెడ్' టోర్నమెంట్ మ్యాచ్‌లు శరవేగంగా సాగుతున్నాయ్. ఇందులో ఆగస్టు 20న లండన్ స్పిరిట్, నార్తర్న్ సూపర్‌చార్జర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు బరిలోకి దిగినప్పటికీ.. జాక్ క్రాలీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. జాక్ క్రాలీ తన పదునైన బ్యాటింగ్‌తో అతడి జట్టు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌ను విజయపథంలో నడిపించాడు. ఈ మ్యాచ్‌లో, లండన్ స్పిరిట్ 8 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో లండన్ స్పిరిట్ మొదట బ్యాటింగ్ చేసింది. డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. ఆ జట్టు పూర్తిగా నిరాశపరిచింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌పై డేవిడ్ వార్నర్ తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. కేన్ విలియమ్సన్ కేవలం 10 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీని తర్వాత, ఓల్లీ పోప్ అజేయంగా 52 పరుగులు చేశాడు. దీంతో లండన్ స్పిరిట్ 100 బంతుల్లో 135 పరుగులు చేయగలిగింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్ 136 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేధించగలిగింది. దీనికి జాక్ క్రాలీ, డేవిడ్ మలన్ సహాయం చేశారు. ఈ ఇద్దరు ఓపెనర్లు మొదటి వికెట్‌కు 63 పరుగులు జోడించారు. దీని తర్వాత డేవిడ్ మలన్ అవుట్ కాగా.. జాక్ క్రాలీ ఒక ఎండ్ నుంచి పరుగుల వరద పారించాడు. తన ఇన్నింగ్స్‌లో 38 బంతులు ఎదుర్కొని అజేయంగా 55 పరుగులు చేశాడు. 66 నిమిషాల పాటు కొనసాగిన ఈ ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలీ స్ట్రైక్ రేట్ 144.73 కాగా.. మొత్తం 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌లలో లండన్ స్పిరిట్.. నాలుగో ఓటమిని చవిచూసింది. అటు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌కు ఇది నాల్గవ విజయం. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌కు జాక్ క్రాలీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ




ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

## పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం

## కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం



పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్- పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్- పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్- పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్-పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

# శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగింది

## పాకిస్థాన్‌లో ఉండుంటే ఉన్నత స్థాయి గౌరవం దక్కేది

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ

ఆసియా కప్ 2025 జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం భారత్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో కూడా దీని గురించి చర్చిస్తున్నారు. ఆసియా కప్ జట్టు నుంచి నుంచి శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటడి ఆటగాళ్లను తప్పించడంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందని.. ఈ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఉన్నత స్థాయి గౌరవం దక్కేదని ఆయన అన్నారు. ఆసియా కప్ కోసం భారత్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలకు చోటు దక్కకపోవడంపై బాసిత్ అలీ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటు, 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి ఈ సీజన్‌లో ఆరో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో చోటుదక్కకపోవడం గమనార్హం. కమ్రాన్ అక్మల్‌తో కలిసి ఓ యూట్యూబ్ షోలో బాసిత్ అలీ మాట్లాడుతూ.."శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ పాకిస్థాన్‌లో ఉండుంటే వారు 'ఏ' కేటగిరీలో ఉండేవారు" అని అన్నారు. "అయ్యర్‌కు అన్యాయం జరిగింది. అతను జట్టులో ఉండాల్సింది" అని బాసిత్ అలీ అన్నారు. భారత్‌కు ఏ జట్టు గట్టి పోటీ ఇస్తుందో కూడా బాసిత్ అలీ పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ పేరు చెప్పకుండా శ్రీలంకను పేర్కొనడం విశేషం. "భారత జట్టు చాలా పటిష్టంగా ఉంది, వారికి శ్రీలంక మాత్రమే పోటీ ఇవ్వగలదు" అని ఆయన అన్నారు. ఆసియా కప్‌లో భారత్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హై-వోల్టేజ్ మ్యా చ్ జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను సెప్టెంబర్ 19న అబుదాబిలో ఒమన్‌తో ఆడనుంది.



# సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన

## అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ మార్చిన బీసీసీఐ

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో



అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు. ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. 2023 జూన్‌లో టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్‌ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్‌ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్‌ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్‌ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కోహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.



# కృతి శెట్టికి కోలీవుడ్ కలిసొచ్చేనా?

తెలుగు తెరపై అందమైన కథానాయికలుగా చాలామంది సందడి చేశారు. అయితే టీనేజ్ లోనే తెరపైకి వచ్చి .. మొదటిలో సినిమాతోనే ఒక ఊపు ఊపేసిన హీరోయిన్స్ చాలా తక్కువనే చెప్పాలి. అలాంటి అతికొద్ది మంది హీరోయిన్స్ లో కృతి శెట్టి ఒకరనే విషయాన్ని ఒప్పుకోవాలి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన ఈ బ్యూటీ, కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఈ మధ్య కాలంలో ఇంతటి అందమైన అమ్మాయి తారసపడలేదనే అంతా అనుకున్నారు. 'ఉప్పెన' సినిమా చూసిన టీనేజ్ కుర్రాళ్లంతా కృతి శెట్టి అభిమానుల జాబితాలో చేరిపోయారు. ఆమె ఫాలోయింగ్ ఒక రేంజ్ లో పెరిగిపోయింది. అందుకు తగినట్టుగానే మొదటి మూడు సినిమాలతోనే హ్యాట్రిక్ హిట్ కొట్టింది. అయితే ఆ తరువాతనే పరాజయాల పరంపర మొదలైంది. పెద్ద బ్యానర్లు .. క్రేజ్ ఉన్న హీరోలు .. అంతో ఇంతో కంటెంట్ ఉన్న సినిమాలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సక్సెస్ లేని చోట అవకాశాలు అడుగుపెట్టబోమనడం సహజమే కదా. తెలుగులో అవకాశాల కోసం ఎదురుచూస్తూ కూర్చోకుండా ఆమె కోలీవుడ్ కి తన మకాం మార్చింది. అక్కడ ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. కార్తీ .. రవి మోహన్ .. ప్రదీప్ రంగనాథ్ సరసన ఆమె మెరవనుంది. ఈ మూడు సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే కావడం విశేషం. ప్రదీప్ రంగనాథ్ జోడీగా చేసిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' వచ్చేనెల 18న విడుదల కానుంది. ఈ మూడు సినిమాలలో ఏ రెండు హిట్ కొట్టినా కృతి మరింత స్పీడ్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.



# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది

%ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు.క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# తన ఫిట్‌నెస్ సీక్రెట్ చెప్పిన అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన ఫిట్‌నెస్‌కు ఎంత ప్రాధాన్యతనిస్తారో అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన తన ఆరోగ్య రహస్యాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి తాను పాటించే ఒక ముఖ్యమైన నియమం సాయంత్రం 6:30 గంటలకల్లా రాత్రి భోజనం పూర్తి చేయడమని ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ ఆసక్తికర విషయాలను తెలిపారు.రాత్రి త్వరగా భోజనం చేయడం ఎందుకు ముఖ్యమో అక్షయ్ కుమార్ వివరించారు. "మనం రాత్రి నిద్రపోతున్నప్పుడు కళ్లు, కాళ్లు, చేతులతో పాటు శరీరంలోని అన్ని భాగాలు విశ్రాంతి తీసుకుంటాయి. కానీ, మనం ఆలస్యంగా భోజనం చేయడం వల్ల కడుపు మాత్రం రాత్రంతా పనిచేస్తూనే ఉంటుంది" అని ఆయన అన్నారు. "మనం ఉదయం లేచేసరికి కడుపు విశ్రాంతి తీసుకునే సమయం వస్తుంది. కానీ మనం అల్పాహారం తినడంతో దానికి మళ్లీ పని మొదలవుతుంది. చాలా రోగాలకు మూలం కడుపేనన్న విషయం మనందరికీ తెలుసు" అని ఆయన పేర్కొన్నారు.రాత్రి 6:30 గంటలకు భోజనం చేయడం వల్ల, మనం నిద్రపోయే సమయానికి అంటే 9:30 లేదా 10 గంటలకల్లా ఆహారం పూర్తిగా జీర్ణమై కడుపు కూడా విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇదే తన ఆరోగ్య రహస్యమని, ఇలా చేయడం వల్ల రోగాలు దరిచేరవని సూచించారు. అంతేకాకుండా, తాను ప్రతి సోమవారం ఉపవాసం ఉంటానని అక్షయ్ కుమార్ మరో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "ఆదివారం రాత్రి భోజనం చేశాక, సోమవారం రోజంతా ఉపవాసం ఉండి మంగళవారం ఉదయం భోజనం చేస్తాను" అని ఆయన తెలిపారు.

# 'విశ్వంభర' గ్లింప్స్..

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రెస్టీజియస్ మూవీ విశ్వంభర. చిరంజీవి లీడ్ రోల్ పోషిస్తుండగా.. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథతో తెరకెక్కిస్తున్నారు. చిరంజీవి సరసన సౌత్ సినీ ఇండస్ట్రీ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషిక రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ లో నటిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు పోషిస్తున్నారు. బీ టౌన్ బ్యూటీ మౌనీ రాయ్ స్పెషల్ సాంగ్ తో సందడి చేయనుండగా.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న విశ్వంభర షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఆ మూవీ.. ఇప్పుడు వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల కానుంది. ఆ విషయాన్ని చిరంజీవి స్వయంగా అనౌన్స్ చేశారు. ఇప్పుడు ఆయన బర్త్ డే (ఆగస్టు 22) సందర్భంగా గ్లింప్స్ ను గురువారం సాయంత్రం రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం సోషల్ మీడియాలో గ్లింప్స్ ఫుల్ వైరల్ అవుతోంది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. సినిమాపై అంచనాలు పెంచుతోంది. వీఎఫ్ ఎక్స్ కు అధిక ప్రాధాన్యమిస్తూ మూవీ తెరకెక్కినట్లు గ్లింప్స్ బట్టి అర్థమవుతోంది. అయితే ఈ విశ్వంభరలో అసలేం జరిగిందో ఈ రోజైనా చెప్తావా? అంటూ ఓ పిల్లాడి మాటలతో గ్లింప్స్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఒక్కడి స్వార్థం యుద్ధంగా మారి అంతులేని భయాన్నిచ్చింది. అంతకుమించిన మరణశాసనాన్ని రాసింది. కొన ఊపిరితో బతుకున్న ఓ సమూహం తాలూకు నమ్మకం.. అలసిపోని ఆశయానికి ఊపిరి పోసేవాడు ఒకడొస్తాడని.. అంటూ మెగాస్టార్ ను పరిచయం చేశారు. ఆ తర్వాత పిల్లాడు ఎవరినీ అడగ్గా.. చిరును రివీల్ చేశారు. అయితే గ్లింప్స్ లో డైలాగ్ హైలెట్ గా నిలిచింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయింది. మంచి ఇంటెన్స్ తో ఉంది. చిరంజీవి లుక్ తో పాటు యాక్షన్ సీన్స్ అయితే వేరే లెవెల్ లో ఉన్నాయి. ఓవరాల్




# సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు... వేతనాల పెంపునకు నిర్మాతల అంగీకారం



గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి.వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి.